# కర్నూలు | నంద్యాల

# వార్త

31 డిసెంబర్ 2025 బుధవారం పేజీలు 4


## ఈవీఎంల భద్రత.. అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఈవీఎంల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని గోదాముల వల్ల విధులు నిర్వహిస్తున్న పోలీస్‌గార్డులు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని టెక్కెమార్కెట్‌యార్డులో ఉన్న ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈసందర ్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాముల వద్ద ఏర్పాటు చేసిన సీళ్ళను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి చేపట్టిన రక్షణ చర్యలు భద్రతా ప్రమాణాలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్నవిషయాన్ని ఆమె సమగ్రంగా సమీక్షించారు. రాజకీయ పార్టీల తరుపున ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్ బాష, టిడిపి నుంచి శివరామిరెడ్డి, బిజెపి నుంచి కె చంద్రశేఖర్, ఆమ్ అద్మీ పార్టీ ప్రతినిధి ప్రదీప్, సిపిఐ నుంచి నరసింహులు తదితర పార్టీ ప్రతినిధులు పర్యవేక్షణలో పాల్గొన్నారు. డిఆర్వో రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తహాశీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎన్నికల డీటీ మనోహర్ కలెక్టర్ వెంట ఉన్నారు.



### లక్షల విలువ గల..
## గంజాయి ధ్వంసం

**: అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా..**

**కర్నూలు డిసెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి :**



ఏపీ డిజిపి గారి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో మంగళవారం భారీగా గంజాయిని ధ్వంసం చేసి నిప్పు అంటించి తగలబెట్టారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ.. ఈరోజు కర్నూలు జిల్లా లోని వివిధ పోలీసుస్టేషన్ ల పరిధులలో 27 కేసులలో స్వాధీనం చేసుకున్న 126 కేజీల గంజాయిని కర్నూలు నగర సమీపంలోని దిన్నేదేవర పాడు దగ్గర ఉన్న జిల్లా పోలీసు ఫైరింగ్ రేంజ్ ప్రాంతంలో ఎక్సైజ్ అధికారులు, రెవిన్యూ అధికారులు కలిసి ధ్వంసం చేశామన్నారు. పెండింగ్ ఉన్నటువంటి ఈ ప్రాపర్టీ మొత్తాన్ని కోర్టు మెజిస్ట్రేట్ అనుమతితో , ఎన్ డిపిఎస్ యాక్ట్ ప్రకారం ప్రొసిడింగ్స్ చేసి పంచనామా ప్రకారం గంజాయిని ధ్వంసం చేసి కాల్చి వేయడం జరిగిందన్నారు. దహనం చేసిన గంజాయి విలువ రూ.10లక్షల 33 వేలు ఉంటుందన్నారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గారితో పాటు ఎక్సైజ్ అడిషనల్ ఎస్పీ సుధీర్ బాబు ,కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ఎక్సైజ్ డిఎస్పీ రామకృష్ణా రెడ్డి, నోడల్ ఆఫీసర్ సిఐ గుణశేఖర్ బాబు, సిఐలు తేజమూర్తి, విక్రమసింహ, శేషయ్య, నాగరాజారావు, ఇతర ఎస్సైలు పాల్గొన్నారు.



### ఆర్థిక నిధుల వినియోగంపై..
# సర్పంచ్‌ల చేతులకు.. సంకెళ్లు..!



- 15వ ఆర్థిక నిధుల వినియోగంపై ప్రభుత్వం ఆలోచన..
- మూడు నెలల్లో ముగియనున్న సర్పంచ్‌ల కాలపరిమితి..
- నిధులు అధికంగా పారిశుద్ధ్యంకే వ్యయం చేయాలంటున్న ఉన్నతాధికారులు..
- మొన్న వచ్చిన తుఫాన్‌కు చేసిన ఖర్చుల పరిస్థితి ఏమిటో..
- ఇంతకు ముందే చేసిన ఎం.బుక్‌ల సంగతిపై ఆందోళన..
- పాత బిల్లులు పెట్టుకునే అవకాశం కల్పించాలంటూ ప్రభుత్వానికి సర్పంచ్‌ల విన్నపం..

"రాష్ట్ర ప్రభుత్వం పంచాయిలకు విడుదల చేస్తున్న ఆర్థిక నిధులకు సంబంధించి గ్రామ సర్పంచ్‌ల చేతులకు సంకెళ్లు విధించింది..15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి విడుదల చేస్తున్న వాటిని సక్రమంగా వినియోగించాలని, ముఖ్యంగా గ్రామంలోనిపారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించి వాటికే ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంది.. వీటి వినియోగంపై సర్పంచ్‌ల పెత్తనానికి మోకాలొడ్డిందని చెప్పవచ్చు.. దీంతో జిల్లాలోని గ్రామ సర్పంచ్‌లు కలవరం పడుతున్నారు..రానున్న మూడు నెలల్లో తమ కాల పరిమితిముగుస్తుండడంతో తాము ఇన్నేళ్లు కష్టపడిన దానికి ఫలితం దక్కడం లేదని వారు వాపోతున్నారు..కాగా మొన్న వచ్చిన తుఫాన్‌సందర్భంగా తాము చేసిన ఖర్చుల పరిస్థితి ఏమిటోనని ఆందోళన పడుతున్నారు.. అయితే ఇంతకు ముందే చేసిన ఎం.బుక్‌లసంగతిపై సమగ్ర నివేధికలను గ్రామ కార్యదర్శుల ద్వారా తీసుకుని తమకు పాత బిల్లులు పెట్టుకునే అవకాశం కల్పించాలంటూ ప్రభుత్వానికి సర్పంచ్‌లు విన్నపాలు చేస్తున్నారు"..

**కోసిగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**

15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది.. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులువినియోగించాలని తెలపడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు గగ్గోలు పెడుతున్నారు..ఇంతవరకు చేసిన ఖర్చులకు సంబందించి15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవచ్చునని ఆశ పడి ముందుగా పనులు చేయించిన సర్పంచ్‌లు నిధుల వినియోగంపైఆంక్షలు విధించటంతో తమకెందుకు ఈ దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

జిల్లా వ్యాప్తంగా ఉన్న 455కుపైగా పంచాయతీలు ఉన్నాయి.. మరో మూడు నెలల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనున్ననేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా 15వ ఆర్థిక సంఘం నిధులు దేనికి పడితే దానికి ఖర్చు చేయవద్దని రాష్ట్రస్థాయి అధికారులద్వారా జిల్లా పంచాయతీ అధికారులకు సూచలను చేసారు.. దీంతో ఈ నిబంధనలు త్వరలో వస్తాయని అవి వచ్చిన తరువాత వినియోగించుకోవచ్చునని చెబుతున్నా వాటిని కేవలం పారిశుద్ధ్యం, వీధి లైట్ల నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల జీతాలకు మాత్రమేవినియోగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది..నిధులను ఆదేశాల మేరకు వాడాలని, అలా కాక విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం..ఇక సర్పంచ్‌ల పదవీ కాలం మరో మూడు నెలల్లోముగియనున్న నేపథ్యంలో ఈ నిధులను ఖాళీ చేసేందుకు సర్పంచ్‌లు ప్రయత్నాలు చేస్తారనే అనుమానంతో ప్రభుత్వం ముందుస్తుగా వారికి సంకెళ్లు వేసారని పలువురు చర్చించుకోవడం విశేషం.. పాత బిల్లులు చెల్లించాలని కార్యదర్శులపై కొందరుసర్పంచ్‌లు ఒత్తిడి చేస్తున్నారని, చేయని పనులకు బిల్లులు సృష్టిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ కార్యాలయం అప్రమత్తమైన విషయం తెలిసిందే..ఇటీవల జిల్లా పరిషత్ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ఈ ఆర్థిక సంఘం నిధుల వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని ఎలాంటి బిల్లులు చేయరాదని ఉన్నతాధికారులు ఆదేశించారు.. తిరిగి వారి నుండే ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని సూచించారు..

**15వ ఆర్థిక సంఘం నిధులను ఇలా వినియోగించాలి:**

ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలు తొలగింపుకు అయ్యే ఖర్చులు, గ్రీన్ అంబాసిడర్లకు డిసెంబరు-25 వరకు ఉన్నబకాయిలు సహా వేతన చెల్లింపులు చేయాలి.. అలాగే ఏపిడిఐఎ స్కీంలకు, సీసీ ఛార్జీలు, గ్రామ పంచాయతీలలోని త్రాగునీటిసరఫరా పథకాలు, ఇతర నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణలకు మాత్రమే నిర్వహణ ఖర్చులు వినియోగించాలని ఆదేశాలు జారీచేసారు..

• వివరాలు 2లో

### వైకుంఠ ద్వారం ప్రారంభించిన..
## పీఠాధిపతులు

**మంత్రాలయం టౌన్ డిసెంబరు 30, ప్రభాతవార్త :**

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో వైకుంఠ ద్వారాన్ని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు మంగళవారం ప్రారంభించారు. వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని రాఘవేంద్ర స్వామి స్వహస్తాలతో ప్రతిష్టించిన నేపథ్యంలో శ్రీ మఠం పీఠాధిపతుల నుంచి పూజలందుకుంటున్నారు. పండితుల వేద మంత్రాల మద్య మంగళ వాయిద్యాల నడుమ వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించిన పీఠాధిపతులు శ్రీ దేవి భూదేవి సమేతంగా వెలసిన శ్రీనివాసుని దర్శించుకొని తులసి అర్చన పుష్పార్చన నిర్వహించి, అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి ప్రత్యేకతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండి, వైస్ చైర్మన్ సిహెచ్ ద్వారకా తిరుమల రావు ఈడిఓ అప్పలరాజు కడప జోన్ ఈడి అధికారి పైడి చంద్రశేఖర్, డిపిటిఓ శ్రీనివాసులు డిప్యూటీ సిఎంఈ హరి నాథ్ బాబు డిఎం మద్దిలేటి నాయుడు శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి ఇతర అధికారులు ఆర్టీసీ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



### ఉపాధి చట్టం ఊరికి చుట్టం..
## పని దినాలు కుదింపు

**– పట్టణంలో పనులు రద్దు..కూలీల పొట్ట కొట్టేయత్నం**



**ఆలూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:**

గ్రామాలలో నెలకొన్న కరువుకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళకుండా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నేడు ఊరికి చుట్టంలా మారడంతో ఉపాధి కూలీల బాధలు వర్ణనాతీతం, ఏటా పని దినాలు కుదింపు, పట్టణాలలో పనులు రద్దు, కూలీల కడుపు కొట్టే యత్నం జరుగుతున్నదని వారు వాపోతున్నారు. ఒకప్పుడు ఉపాధి హామీ పథకం అంటే గ్రామీణ ప్రాంతాలకు కొండంత అండగా ఉండేది. వామపక్షాలు కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వంతో పోరాడి 2006న ఈ చట్టాన్ని సాధించారు. ఆకలితో ఏ ఒక్క పేదవాడు ఆకలితో ఉండకూడదన్నదే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని చూపాలి లేదంటే నిరుద్యోగ భృతి చెల్లించాలని చట్టం చెబుతుంది. కానీ నేడు పాలకులు ఈచట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారు. 2014లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పథకంలో అనేక చట్టాలు..అటుపోట్లకు గురైంది. నిధుల కేటాయింపులు, కుదింపులకు గురి చేస్తూ యంత్రాలను ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఏకంగా పేరు మారుస్తూ చట్టబద్దతను తగ్గిస్తూ కేవలం ఒక పథకానికే కుట్ర జరుగుతుందని గతంలో 90శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 40శాతం పెంచారు. దివాలా తీసిన రాష్ట్రాలకు అది ఆర్థిక గుదిబండగా మారింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసేలా ఉంది. ఈ పథకం పూర్తిగా రద్దు చేసే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర ప్రజలు ఆరోపిస్తున్నారు. చట్టం అమలులో అధికారుల కొరత తీవ్రంగా వేదిస్తుంది.కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లు లేక పోవడంతో పనులు ముందుకు సాగడంలేదు. కూలీల సంఖ్యను తగ్గించేందుకు ప్రభుత్వం ఈకేవైసి కేవైసి అని నిభంధన తెచ్చిందని, ఆలూరులో 14 వేలకు పైగా జాబ్ కార్డ్స్ హోల్డర్స్ ఉన్నారు. అయితే ఇందులో 80శాతం ఈకేవైసి అయింది. మిగతావారు ఇతర కారణాలతో ఈకేవైసీ తీసుకోవడం లేదని, కొంత మంది ఫీల్డ్ అసిస్టెంటులు చెబుతున్నారు. మరో వైపు కూటమి ప్రభుత్వం 2026 జనవరిలో కొత్త జాబ్ కార్డులు జారి చేయనున్నది. వివాహామైన కుటుంబాలకు ఇదిపెద్ద దెబ్బ అని చెబుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పని దినాలు భారీగా కుదించారు. ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు పని దినాలతో పాటు కూలీలు కూడా తగ్గాయని కొంత మంది ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే ఉపాధి చట్టాన్ని కూలీలు అనుసంధానంగా మార్చాలని, అలాగే కూలీల రేట్లను కూడా పెంచాలని మండల ఉపాధి హామీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకెళ్లండి

**- చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ : జిల్లా కలెక్టర్**

**హొళగుంద, డిసెంబరు 30, ప్రభాతవార్త;**

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కన్నడ మాధ్యమం)ను, హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ పాఠశాల ఆవరణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఏకాగ్రతతో చదవ గలుగుతారని చెప్పారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రతను పరిశీలించి, భోజనం రుచి చూశారు. భోజనం బాగుందని, వంటశాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పోషకాహారం అందించాలని హెడ్‌ఎంను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఎలా చదువుతున్నారు, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రణాళికబద్ధంగా పదో తరగతి విద్యార్థులు చదవాలన్నారు. కష్టపడిగాకుండా ఇష్టపడి చడివి మంచి మార్కులు సాధించాలన్నారు.

**- రేషన్ సరుకుల్లో అక్రమాలకు తావు లేకుండా పంపిణీ చేయాలి ; జిల్లా కలెక్టర్**

రేషన్ షాపుల ద్వారా సరుకులను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రమైన హొళగుందలోని ప్రభుత్వ



చౌక ధరల దుకాణం-03ని కలెక్టర్ తనిఖీ చేశరు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ, స్టాకు వివరాలు, ఈ-పాస్ యంత్రాల వినియోగం, కార్డుదారుల హాజరు నమోదు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి కార్డుదారుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో నాణ్యమైన నిత్యావసర సరుకులను అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

• వివరాలు 2లో

## రాష్ట్రానికి కొత్తగా.. 1050 ఎలక్ట్రిక్ బస్సులు

**: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు**



**పత్తికొండ రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని అన్ని బస్ డిపోలలో ఉన్న సమస్యలు పరిష్కరించి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో పత్తికొండ ఆర్టిసి బస్టాండ్ చేరుకున్న ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 121 బస్ డిపోలను సందర్శించినట్లు అందులో భాగంగానే పత్తికొండ చివరిగా సందర్శించినట్లు, డిపోల సందర్శించిన ప్రతి చోట అక్కడికి వెళ్ళిన సమయంలో ప్రయాణికులతో, విలేకరులతో మాట్లాడడం వల్ల అక్కడున్న సమస్యలు తెలుసుకొని పరిష్కారాన్ని కృషి చేస్తున్నట్లు తెలిపారు.

•వివరాలు 2లో



## కన్నులపండువగా.. శ్రీమద్దిలేటి నరసింహాస్వామి.. కళ్యాణమహోత్సవం

- ఉత్తరద్వార దర్శన భక్తులతో కిక్కిరిసిన వైష్ణవ ఆలయాలు
- మద్దిలేటి స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం

**బేతంచెర్ల, డిసెంబరు 30, ప్రభాతవార్తః**

ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్ల లోక కళ్యాణార్థం నిర్వహించిన కళ్యాణ మహోత ్సవం అంగరంగ వైభవంగా కన్నులపండుగగా జరిగింది.మంగళవారం తెల్లవారుజాము నుండే మండలంలోని వైష్ణవ ఆలయాలు ఉత్తర ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తులతో కిక్కిరిసిపోయాయి. మద్దిలేటిస్వామి ఆలయంలో ఉత్తర ద్వారాదర్శనం కోసం అశేష భక్తజనం తరలిరావడంతో ఆలయ పరిసరాలన్ని జనసంద్రంగా మారాయి. ఉప కమిషనర్ మరియు ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణమహోత ్సవాన్ని వేదపండితులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక వద్ద అశేషజనవాహిన మధ్య లోక కళ్యాణార్థం కళ్యాణమహోత ్సవాన్ని





నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ప్రతినిధులు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అశేష జనవాహిని తరలిరావడంతో ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా సిఐ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బేతంచెర్ల పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నందు ఉత్తర ద్వారాదర్శనంతో పాటు కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. అలాగే పలు ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఉత్తరద్వారా దర్శనాన్ని నిర్వహించడం జరిగింది. అయా కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు అశేష భక్తులు పాల్గొన్నారు.



2లో

### అదుపులో..
## శాంతిభద్రతలు..!

: 2025లో నేరాల సంఖ్యలో స్వల్ప పెరుగుదల
: భారీగా రోడ్డు ప్రమాదాలు,
: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఆర్థిక నేరాలు
: బెట్టింగ్ కేసులపై కఠిన చర్యలు
: వార్షిక నివేదికను విడుదల చేసిన జిల్లా ఎస్పీ

**కర్నూలు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :**

జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని జిల్లా ఎస్పీ విక్రాంతి పాటిల్ వెల్లడించారు. గత సంవత్సరంతో పోల్చితే చాలా స్వల్పంగా పెరుగుదల ఉందని అయితే అదే క్రమంలో పోలీసు చర్యలు బలంగా ఉన్నాయని అందులో భాగంగా పలువురు నేరస్తులకు కోర్టులో శిక్షలు పడేలా చేశామన్నారు. అదే క్రమంలో కరుడుగట్టిన నేరస్తులను జిల్లా బహిష్కరణ చేయించామని వివరించారు. ఇక డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు ఇతర మోటార్ వెహికల్ చట్టాల మేరకు భారీగా కేసులు నమోదు చేశామన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వార్షిక నివేదికను

## చెంచు గిరిజనలుకు.. ఉచిత స్పర్శదర్శనం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు30, ప్రభాతవార్త :**

శ్రీశైలక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం కల్పిచండం జరిగిందని శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం చెంచు గిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిధ్యాలతో,చెంచు నృత్యాలతో మల్లన్న స్పర్శదర్శనంకు తరలివచ్చారన్నారు.ఈ సందర్బంగా వారికి చైర్మన్ రమేష్‌నాయుడు,అధికారులు సాదర స్వాగతం పలికారన్నారు.స్పర్శదర్శనం అనంతరం చెంచులకు అన్న ప్రసాదాన్ని స్వీకరించారన్నారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ చెంచుల భ్రమరాంబాదేవిని తమ కూతురిగా,మల్లికారుజనస్వామిని తమ అల్లుడిగా బావిస్తారన్నారు.ఇదే విధంగా ప్రతి నెల ఒకరోజున చెంచులకు ఉచిత స్పర్శదర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ ఉచిత స్పర్శదర్శనం చెచులకు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు చెంచులు తమ సంతోషంను వ్యక్తం చేసారు.



# భవనాశి నది ప్రవాహం నుండి మా పొలాలను కాపాడాలని కోర్టును ఆశ్రయించిన రైతులు

– నది పరిసర ప్రాంతాలను పరిశీలించాలని కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ – భవనాశి నదిని పరిశీలించి రైతులను విచారించిన కమిటీ



**పాములపాడు, డిసెంబరు 30, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలోని భవనాశి నది ప్రతి సంవత్సరం వర్షాకాలంలో అత్యధిక వర్షాలు కురిసినప్పుడు, వరదరాజస్వామి ప్రాజెక్టు గేట్లు ఎత్తినప్పుడు నది ప్రవాహం పరిసర ప్రాంత పొలాలన్నింటికి నీరుచేరుకొని ప్రతిసంవత్సరం వేసిన పంటలు దెబ్బతింటున్నాయని తీవ్రంగా నష్టపోతున్నామని ఇస్కాల గ్రామానికి చెందిన రైతులకు శాశ్వతపరిష్కారం చూపి తమ పొలాలకు భవనాశి నది వరద రాకుండా చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయించారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ, ఇరిగేషన్, అగ్రికల్చర్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసిన నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి నివేదికలు అందజేయాలని కలెక్టర్ అదేశించారు. అందులో భాగంగా మంగళవారం ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్‌రావు, వరదరాజుల స్వామి ప్రాజెక్టు చైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డీఈలు మురళీకృష్ణ, రాజు, ఏడిఏ హేమలత, తహశీల్దార్ సుభద్రమ్మ, ఏవో మహేశ్వర్‌రెడ్డిలు పాములపాడు తహశీల్దార్ కార్యాలయం నందు మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు రైతులకు కలిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భవనాశి నదిని కమిటీ సభ్యులు ఫీల్డ్‌కు వెళ్లి పరిశీలించారు. భవనాశి నది దాదాపుగా వరదరాజస్వామి ప్రాజెక్టు నుండి సంగమేశ్వరం వరకు దాదాపు 31 కిలోమీటర్లు కలిగి ఉంది. వెడల్పు దాదాపుగా 70 మీటర్లు కలిగివుండాలని నది పరివాహక రైతులు కాలక్రమేనా నదిని అక్రమించడం వల్ల అధికవర్షాలు వచ్చినప్పుడు, వరదరాజస్వామి ప్రాజెక్టు గేట్లు ఎత్తినప్పుడు నది వెడల్పు తక్కువ ఉండడంతో నీటి ప్రవాహంతో పరివాహక పొలాల్లో నీరు చేరి పంటలకు నష్టం జరుగుతుందన్నారు. నది సామార్థ్యం కలిగి ఉండకపోవడంతో ప్రతి సంవత్సరం రైతులకు నష్టం జరుగుతుంది. ఈసంవత్సరం దాదాపు 1100 ఎకరాల పంట నష్టం జరిగింది. ఈవిషయాలన్నింటిని కమిటీ సభ్యులు పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు నివేదికను అందించనున్నట్లు తెలిపారు.

## ఆర్థిక నిధుల వినియోగంపై.. సర్పంచ్‌ల చేతులకు.. సంకెళ్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సీఎఫ్ఎంఎస్, పిఎఫ్ఎంఎష్‌ల బిల్లులు రూపొందించే పంచాయతీ అభివృద్ది అధికారులు ఈ ఆదేశాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత వహించాల్సి ఉంటుంది..

**ద్వితీయ త్రైమాసిక నిధులు విడుదలల్లోనే ఆంక్షలు:-**

గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం మూడు నెలల్లో ముగియనుండటంతో వారు ఆ నిధులను వివిధ కారణాలకు వినియోగిస్తారని ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తోంది.. ముఖ్యంగా రాష్ట్రంలో వైసీపీ సర్పంచ్‌లే ఎక్కువగా ఉండటంతో ఈ ఆంక్షలుపెట్టారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 495 పంచాయతీలలో చిన్న పంచాయతీలకు రూ.3 లక్షల నుంచిరూ.4 లక్షలు, మేజర్ పంచాయతీలల్లో రూ.7 లక్షల నుంచి 10 లక్షలు వరకు ఈ 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అవుతుంటాయి.. రెండు నెలల క్రితం ఒక త్రైమాసిక(క్వార్టర్) నగదు పంచాయతీలకు జమ చేయగా రెండవ క్వార్టర్‌లలో 15వ ఆర్థికసంఘం నిధుల కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఈ ఆంక్షలు ఇబ్బందిగా మారాయన పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు..ఒక క్వార్టర్ నిధులు సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో విడుదల చేస్తుండగా, రెండో క్వార్టర్ నిధులు జనవరి లేదా ఫిబ్రవరి నెలల్లోవిడుదల చేయాల్సి ఉంది.. అయితే ముందుగానే ఆంక్షలు పెట్టడంతో సర్పంచ్‌లు తలలు పట్టుకుంటున్నారు.. కాగా జిల్లా స్థాయిఅధికారులు ఈ నిబంధనలు సడలిస్తారని చెబుతున్నా సర్పంచ్‌లు మాత్రం అవేమి జరగవని వాపోతున్నారు..

తుఫాన్ సమయంలో పనులు చేసిన పంచాయతీల పరిస్థితి:-మొన్న వచ్చిన మొంథా తుఫాన్ ప్రభావం కర్నూలు జిల్లాలో ఎక్కువ ప్రభావం చూపించక పోయినప్పటికి కొన్ని చోట్ల జరిగిన నష్టానికి పలు పంచాయతీలు పనులు చేసాయి.. రోడ్లు, సైడ్ డ్రైన్లు నిర్మాణం చేసిన బిల్లులు ఎం.బుక్ రికార్డులు చేసిపంచాయతీ కార్యదర్శులు సిద్ధం చేసారు.. విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసే సమయంలో పైపులైన్ లీకేజీ కారణంగా పనులుచేపట్టడం జరిగింది.. హోర్డర్లు, వీధిలైట్లు కొనుగోళ్లు, మరమ్మత్తులకు నగదును ఖర్చు చేసారు.. పంచాయతీ సర్పంచ్‌లు అప్పులు తెచ్చి పనులు చేయించి డబ్బుల కోసం కాపలా కాస్తుంటే ఇలా తమ చేతులకు సంకెళ్లు వేయడం ఎంత వరకు సబబు కాదనిసర్పంచ్‌లు వాపోతున్నారు..తుఫాన్ కారణంగా జరిగిన నష్టానికి సంబందించి అద్దె జనరేటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటినిఅందించారు.. సూపర్ శానిటేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో సున్నం, బ్లీచింగ్ కొనుగోలు చేసినట్లు, ప్రజలను పునరావాసకేంద్రాలకు తరలించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించామని సర్పంచ్‌లు తెలుపుతున్నారు.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుతుఫాన్ పనులు చేసినట్లు వాటికి సంబందించిన బిల్లులు పెట్టే సమయంలో ఆంక్షలు సరికావని కార్యదర్శులు సైతం ఆందోళనచెందుతున్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గతంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించుకునే వెసలుబాటు కల్పించాలనికోరుతున్నారు.. ఆంక్షలు సడలించి తమకు సంకెళ్ల తొలగించాలని పంచాయతీ సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు..

## అదుపులో.. శాంతిభద్రతలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విడుదల చేశారు. 2024తో పోలిస్తే 2025లో మొత్తం నేరాల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నట్లు గణాంకాలు వెల్లడించాయి. 2024లో మొత్తం 4022 నేరాలు నమోదు కాగా, 2025లో 4051 నేరాలు నమోదయ్యాయి. ఇది 0.7 శాతం పెరుగుదలగా అధికారులు పేర్కొన్నారు. హత్యల విషయంలో 2024లో 34 కేసులు నమోదు కాగా, 2025లో 29 కేసులకు తగ్గాయి. హత్యాయత్న కేసులు 41 నుంచి 29కి తగ్గాయి. కిడ్నాప్ కేసులు 2024లో 16 ఉండగా, 2025లో 17గా నమోదయ్యాయి. ప్రాపర్టీ నేరాల విషయానికి వస్తే 2025లో మొత్తం రూ.8,90,33,984 విలువైన నేరాలు నమోదయ్యాయి. ఇందులో రూ.6,07,59,891 విలువైన ఆస్తిని రికవరీ చేసినట్లు తెలిపారు. డకాయిటీ కేసులు 2024లో 6 ఉండగా 2025లో 4కు తగ్గాయి. రాబరీ కేసులు 4 నుంచి 8కు పెరిగాయి. దొంగతనాలు 290 నుంచి 283కు తగ్గగా, వాహన దొంగతనాలు 26 నుంచి 46కు పెరిగాయి. ఇతర దొంగతనాలు 117 నుంచి 119కు చేరాయి. రోడ్డు ప్రమాదాల విషయంలో 2024లో 547 ప్రమాదాలు జరగగా 270 మంది మృతి చెందారు. 2025లో ప్రమాదాల సంఖ్య 658కు చేరగా 278 మంది మృతి చెందారు. మహిళలపై జరిగిన నేరాలు 2025లో మొత్తం 50 కేసులుగా నమోదయ్యాయి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 2024లో 124 కాగా 2025లో 107కి తగ్గాయి. సైబర్ నేరాలు 2024లో 107 ఉండగా 2025లో 64కు తగ్గాయి. ఈ కేసుల్లో రూ.82.90 లక్షలను ఫ్రీజ్ చేయగా, రూ.5.86 కోట్లను బాధితులకు తిరిగి జమ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో 2025లో 4,219 ఫిర్యాదులు నమోదు కాగా, వాటిలో 4,117 ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. దోష నిర్ధారణ కేసుల్లో మొత్తం 23 కేసుల్లో 53 మందికి శిక్షలు విధించబడ్డాయి. చట్ట అమలు చర్యలలో భాగంగా 2025లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9,196గా నమోదయ్యాయి. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 17,392కు చేరాయి. మైనర్ డ్రైవింగ్ కేసులు 7,203గా నమోదై రూ.10.03 లక్షల జరిమానా విధించారు. మోటార్ వెహికిల్ చట్టం కింద 71,705 కేసులు నమోదు చేసి రూ.2.77 కోట్ల జరిమానా వసూలు చేశారు. అలాగే నిషేధిత మద్యం కేసులు 133, ఎక్సైజ్ (విదేశీ) కేసులు 141గా నమోదయ్యాయి. మట్కా కేసులు 89 నమోదు కాగా రూ.9.36 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. గ్యాంబ్లింగ్ కేసులు 304 నమోదు చేసి రూ.1.16 కోట్ల నగదు స్వాధీనం చేశారు. క్రికెట్ బెట్టింగ్ కేసులు 2 నమోదు కాగా రూ.70 వేల నగదు స్వాధీనం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 2,539 మందిపై బైండోవర్ చర్యలు చేపట్టగా, జిల్లాలోని 11 మండలాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, డిసి ఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, మహిళా పియస్ సిఐ రామయ్యనాయుడు , కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహ, కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు తాలుకా సిఐ తేజా మూర్తి, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ పాల్గొన్నారు.

## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకెళ్లండి

**(మొదటి పేజీ తరువాయి ) :** అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం 65 సంవత్సరాలు ఉన్న వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న హోమ్ డెలివరీ ప్రక్రియను పరిశీలించారు. ప్రతినెలా నిర్దేశించిన తేదీల్లో ఓమ్ డెలివరీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ డెలివరీ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బసమ్మ, మీనాక్షమ్మలకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించారు. ప్రభుత్వం అందజేస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జి.సుధాకర్, సమగ్రశిక్ష ఏపీసీ లోకరాజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజారఘువీర్, ఆదోని ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్ హొళగుంద ఎంపీడీఓ విజయలలిత, ఎంఈఓ-1, 2 సుధారాణి, కబీర్‌సాబ్, తహసీల్దార్ నిజాముద్దీన్, ఆర్ఐ మహేష్‌గౌడ్, వెలుగు ఏపీఎం సూర్యప్రకాష్, టీడీపీ నాయకులు, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టీడీపీ సీనియర్ నాయకులు ఈ.గోవింద్‌గౌడ్, మాజీ మండల కన్వీనర్ ఈరన్నగౌడ్, కర్నూలు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అబ్దుల్‌సుభాన్,సర్పంచ్ చలువాది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్‌గౌడ్, ఏఓ ఆనంద్ లోకదళ్, ఎంఈఓ విరుపాక్షి, ఎస్ఐ దిలీప్‌కుమార్, మైనార్టీ నాయకులు మోహిన్, డీలర్ జేరుబండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

– ఎస్ఐ జయప్ప



**రుద్రవరం, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మండలంలోని అయా గ్రామాల్లోని ప్రజలు 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ జయప్ప తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి రాబోవు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ప్రతిసంవత్సరం డిసెంబరు 31 మరియు జనవరి 1న నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కొంతమంది అత్యుత్సాహం అజాగ్రత్త వల్ల కొన్ని కుటుంబాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకోవడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరు రాబోవు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను పోలీసు వారు సూచించిన సూచనలు పాటించి సంతోషకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన అన్నారు. మహిళల రక్షణ కోసం పోలీసుల టీమ్స్ మఫ్టీలో రద్దీగా ఉండే ప్రదేశాల్లోగస్తీ నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి హోటళ్లు, వైన్‌షాపులు, బార్‌లు మూసివేయాలన్నారు. డిసెంబరు 31 రాత్రి ప్రధాన రోడ్లపై అంక్షలు లేదా మళ్లింపులు ఉండవచ్చన్నారు. ఏవరికైనా అవసరమైతే అత్యవసర సేవల కోసం 112కు డయల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చన్నారు.

## రాష్ట్రానికి కొత్తగా.. 1050 ఎలక్ట్రిక్ బస్సులు

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రస్తుతం పత్తికొండ బస్టాండుకు మూడు ప్లాట్ ఫామ్ లకు బస్టాండు రూఫ్ ఉన్నదని దాన్ని విస్తరించి ఐదు ప్లాట్ ఫామ్ములతో సదుపాయాలు కల్పిస్తామని, ప్రయాణికులకు సౌకర్యార్థం త్రాగునీరు, టాయిలెట్లు, బస్టాండు ఆవరణంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు సిసి రోడ్లు వేస్తామన్నారు. రాష్ట్రానికి కొత్తగా 1050 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నట్లు, వాటిలో 50 బస్సులు కర్నూలు జిల్లాకు కేటాయించినట్లు వాటిని ఎలక్ట్రిక్ రీఛార్జ్ సెంటర్లు ఉన్నచోట తిప్పి అక్కడున్న బస్సులను ప్రయాణం కుల సౌకర్యార్థం మిగతా డిపోలకు కేటాయిస్తామన్నారు. పత్తికొండ డిపో నందు అన్ని పాత బస్సులే తిప్పుతున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు డిపోలో పాతబడిన బస్సులకు వాటి స్థానాల్లో కొత్తవి కేటాయిస్తామని లేదా బస్సు ఇంజను కండిషన్ సరిగా ఉన్న వాటికి బాడీ మొత్తాన్ని మార్చి ప్రయాణకులకు అనుగుణంగా సీట్లు రూపుదిద్దుతామని ఈ పని రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బస్సులో ఎక్కి ప్రయాణికులతో స్త్రీలకు శ్రీ శక్తి పథకం వర్తింప చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులు వర్తింప చేస్తున్నారని సమాధానం ఇస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా వృద్ధులకు 60 సంవత్సరాల పైబడిన వారికి ఆధార్ కార్డు మీద వచ్చే టికెట్ రాయితీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జిల్లా పర్సనల్ ఆఫీసర్ రామకృష్ణ, ఆర్టీసీ డిపో మేనేజర్ రఫిక్ అహ్మద్ లు, ఆర్టీసీ బస్టాండు, రూఫ్ విస్తరణకు ప్రతిపాదనలతో కూడిన డిజైన్ చేసిన డ్రాయింగ్ లో చూపించారు. బస్సు డిపోను సందర్శించి అక్కడ ప్రతీకగా మొక్క నాటారు. విజయవాడ, శ్రీశైలం లకు బస్సు నడపాలి పత్తికొండ నుండి విజయవాడ వెళ్ళుటకు బస్సు సౌకర్యం లేదని దానివల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, విజయవాడ అమరావతి రాజధాని రాజధానిగాను విద్యార్థులకు ఎడ్యుకేషన్ హబ్ గాను ఉందని, అలాగే శ్రీశైలం పుణ్యక్షేత్రం కు భక్తులు వెళ్లి రావడానికి సౌకర్యం కల్పించాలని ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రాలను అందజేశారు.

## ముస్లీంల మనోభావాలను దెబ్బతీసిన ఆర్యవైశ్యులు

**కోవెలకుంట్ల, డిసెంబరు 30, ప్రభాతవార్త:** కోవెలకుంట్ల పట్టణంలో హిందువులు, ముస్లీంలు, క్రైస్తవులు అనే తేడా లేకుండా ఐక్యమత్యంకు ప్రతిరూపంగా ఉన్న కోవెలకుంట్ల పట్టణంలో ఓ ఆర్యవైశ్యుడు ముస్లీంల మనోభావాలను దెబ్బతీసే విధంగా విడియో పెట్టడంతో ముస్లీంలు మంగళవారం రాత్రి 7.30 గంటలకు రోడ్డుపై బైఠాయించారు. ఆర్యవైశ్యులు ఏవరు ముస్లీంల వద్ద పూలదండులు బోకేలు కొనుగోలు చేయరాదని ఆర్యవైశ్యుడు విడియో పెట్టారని ముస్లీంల ఆరోపణ. దీంతో ఉదయం ముస్లీంల అంతా సర్కిల్ కార్యాలయం ఎదుట గుమిగూడారు. దీంతో సిఐ హనుమంతు నాయక్ ఆర్యవైశ్యన్ని పిలిపించి ఐక్యమత్యంగా ఉండే కోవెలకుంట్ల పట్టణంలో మతసామరస్యానికి ఇబ్బందులు కలిగే విధంగా విడియోపెట్టడం మంచిదికాదని సున్నితంగా హెచ్చరించారు. అయితే దీనికి స్పందించిన ఆర్యవైశ్యుడు తిరిగి విడియో పెడతానని సిఐ వద్ద అంగీకరించారు. అయితే రాత్రి 7.30 గంటలు అయినా కూడ పొరపాటు అయిందని విడియో పెట్టకపోవడంతో తిరిగి ముస్లీంలు సర్కిల్ కార్యాలయం వద్దకు వచ్చి నాలుగురోడ్ల కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించారు. దీంతో 15 నిమిషాల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. వీధి నిర్వహణలో భాగంగా వేరోకస్టేషన్‌లో ఉన్న సిఐ హనుమంతనాయక్ సమాచారం తెలుసుకొని హుటాహుటిన కోవెలకుంట్ల నాలుగు రోడ్ల కూడలి వద్దకు చేరుకున్నారు. ఆయన రాకతో ఆర్యవైశ్యుడు ముస్లీంలకు పొరపాటు అయిందని విడియో తయారుచేసి పంపడంతో సమస్య సద్దుమణిగింది. మొత్తం మీద మతసామరస్య సమస్యగా మారే పరిస్థితుల్లో సిఐ హనుమంతు నాయక్ చాకచక్యంగా పరిస్థితిని చక్కదిద్దారు. దీంతో పట్టణ ప్రజలు సిఐకి ధన్యవాదాలు తెలిపారు.



## పేదల ఆకలి తీర్చేందుకే శ్రీ విశాలాక్షి పథకం





**నంద్యాల, డిసెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల ఆకలి తీర్చేందుకే విశాలక్షి పథకమని నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ రాజేష్ ఆర్థికసహకారంతో రూపాయికే విజిటబుల్ పలావ్, కర్రి ఇస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు సీనియర్ పాత్రికేయులు నూర్ బాషా తెలిపారు. నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సంఘమిత్ర బాలుర గృహం సమీపంలో ఏర్పాటుచేసిన విజిటబుల్ పలావ్ కౌంటర్‌ను కూరగాయల మార్కెట్ ప్రసాద్, ఏపీయుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శి ఉస్మాన్ బాషా, ఏపీడబ్ల్యుజే నంద్యాల ఉపాధ్యక్షులు నూర్ బాషాలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గోళ్ళ రాజేష్ పేదలకు తనవంతు సహాయం అందించేందుకు ఆకలితీర్చేందుకు ఒకరూపాయికే పలావ్, కర్రీ పప్పు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పేద ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఇటువంటి కార్యక్రమాన్ని గోళ్ళరాజేష్ తల్లి విశాలక్షి పేరిట ఈపథకం నంద్యాలలో ప్రారంభించడం శుభపరిణామని ప్రతిరోజు నిరంతరం ఈ పథకం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గోళ్ళ రాజేష్ నంద్యాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ఇటీవల తుఫాన్ వల్ల పంటదెబ్బతిన్న కౌలు రైతులకు ఆర్థికసాయం దీర్ఘకాలిక రోగులకు మందులు కోనేందుకు ఆర్థిక సహాయంగా కొన్ని లక్షల రూపాయలు పంపిణీ చేశారని, వికాస వృత్తి కింద ఉద్యోగం లేని నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈఅవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొలిమిగుండ్లలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

**కొలిమిగుండ్ల, డిసెంబరు 30, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొండపైన వెలసిన శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవాలంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉదయం 6 గంటల నుండి ఉత్తరద్వారం నుండి స్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి అశేషజనం భక్తులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని గ్రామపెద్దలు పర్యవేక్షించాచగా స్వామివారిని కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు దంపతులు దర్శించుకున్నారు. భక్తులందరికి ఉదయం 11 గంటల నుండి రాంకో సిమెంటు యాజమాన్యం వారు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసువారు పర్యవేక్షించారు. ఎఎస్ఐ బాబాఫకృద్దీన్ దగ్గరుండి పర్యవేక్షించారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు



**నందికొట్కూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి పురస్కారించుకొని మంగళవారం ఉత్తర ద్వారం నుండి శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అలయ అర్చకులు ఉదయం అయిదు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అలంకారాలు పూజలు, అభిషేకాలు,అనంతరం మహా మంగళవారతి వంటి పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం నూతనంగా నిర్మించిన ఉత్తర ద్వారం నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ప్రవేశం కల్పించడంతో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా ఓ నమో వేంకటేశా అంటూ భక్తులు నినాదాలు చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భంధోబస్తు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే విజయం మీ సొంతం..



**బనగానపల్లె, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండలంలోని పలుకురు జిల్లా పరిషత్ పాఠశాల యందు శ్రీ జె కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు యండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాలు 100 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పరీక్షలు విజయంపై అవగాహన సదస్సు పలుకూరు గ్రామానికి చెందిన మండ్ల నాగిరెడ్డి సహకారంతో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా బ్రహ్మానంద చారి మాట్లాడుతూ ఇష్టపడి చదివితే విజయం మీ సొంతమని కాలం విలువ అనేకంశాలు విద్యార్థులకు వివరించారు పలుకూరు జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం గౌరీ శంకర్ ఉపాధ్యాయులు కేసి శ్రీనివాసులు ఎస్ఎండి రఫీ పరమేశ్వరుడు లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం దాతైన ఎం నాగిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు పదో తరగతి విద్యార్థులపై మేము ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు అనంతరం వంద మంది విద్యార్థులకు మొదటి ర్యాంకు వంద సూత్రాలు పుస్తకాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అహోబిలంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి





**ఆళ్లగడ్డ, డిసెంబరు 30, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి సన్నిధిలో మంగళ వారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అడ్మిని స్ట్రేట్ అఫీసర్ వివిఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. అహోబిలంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 2 గంటలకు దనుర్మాసం పూజ నిర్వహించి భక్తులకు తెల్లవారుజామున 4 గంటలకు వైకుంఠ ద్వారదర్శనం చేయించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులైన శ్రీప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు గరుఢవాహనంపై ఊరేగింపులు నిర్వహించారు. ఈఉత్సవంలో అర్చకులు కళ్యానరంగన్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ వివిఎన్ రామానుజన్, మనియార్ సౌమ్యనారాయణన్, అర్చకులు ఉభయదారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే ఎగువ అహోబిలంలో ఉత్సవమూర్తులైన శ్రీజ్వాలా నరసింహాస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారు జామున పూజలఅనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనభాగ్యం కల్పించారు. ఎగువ అహోబిలం సమీపంలో వున్న కారంజి నరసింహాస్వామి ఆలయం స్వయాన ఉత్తర ద్వారాలు ఉండడంతో భక్తులు విరివిగా పాల్గొని మూలమూర్తులను దర్శించుకున్నారు. ముక్కోటీ ఏకాదశి సందర్భంగా పోలీస్‌శాఖ పరంగా ఆళ్లగడ్డ రూరల్ సిఐ బివి రమణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో శాంతిభద్రతలను నెలకొల్పి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## విద్య అనేది సమజ సేవే గాని వ్యాపారం కాదు



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ నందు దీక్ష జూనియర్ కళాశాలలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదివే ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన ఫెస్ట్ డే వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా దీక్ష జూనియర్ కళాశాల వ్యవస్థాపకులు కీ.శే శ్రీ బూదురు వీరారెడ్డి చిత్రపటానికి కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ శ్రీమతి సుజనారెడ్డి, ప్రిన్సిపల్ మద్దిలేటి తో పాటు కళాశాల అధ్యాపక బృందంతో కలసి నివాళులర్పించారు. ఈ ఫెస్ట్ డే వేడుకలను ఉద్దేశించి కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి మాట్లాడుతూ విద్య అనేది సామజిక సేవే గాని వ్యాపారం కాదని స్పష్టం చేశారు. విద్యాభ్యాస దశలో ఇంటర్మీడియట్ విద్య అతిప్రాముఖ్యమైనది, ఈ దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా ప్రతి విద్యార్ధి విద్యాభ్యాసంలో కష్టపడేతత్వం, క్రమశిక్షణతో పాటు వినయ విధేయతలు అలవర్చుకొని ముందుకెళ్లాలని హితువు పలికారు. దీక్ష అంటేనే ర్యాంకులు ర్యాంకులు అంటేనే దీక్ష అనే విధంగా పట్టణంలో మన దీక్ష కళాశాల నిరూపించిందని, కావున ప్రతి విద్యార్ధి ఫిబ్రవరి నెలలో జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో దృష్టి సారించి మంచి ఫలితాలతో అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు. దీక్ష కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి విద్యతో పాటు క్రమశిక్షణ మరియు నైతిక విలువలు అలవర్చుకునే విధంగా తీర్చిదిద్దుతున్న కళాశాల అధ్యాపకులను సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సూచనారెడ్డి అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. విద్యా బోధనల ద్వారా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న కళాశాల అధ్యాపకులను చిరు సన్మానంతో సత్కరించారు. ఈ వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటి, సీనియర్ అధ్యాపకులు రాజ్ కుమార్, ఎం.సురేష్, గౌస్, వి. శివకుమార్ సి. సురేష్, అంజిరెడ్డి, విరుపాక్షి, లింగమయ్య, రాముడు, నరసింహులు, పాల్ రాజ్, గోపాలకృష్ణ, నూరిల్లా, వీరేష్,లలిత, రాజేశ్వరి, రమాదేవి, పవిత్ర, జోష్న, ప్రీతి, లక్ష్మి, ధనుంజయ, గోవిందు మరియు అధ్యాపకేతర సిబ్బంది రఘు రెడ్డి, శిల్ప, నౌషద్ తో పాటు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఫెస్ట్ డే వేడుకలను విజయవంతం చేశారు.

## సమయపాలన పాటించని అంగన్వాడీ కేంద్రాలు




**పత్తికొండ,డిసెంబరు 30,ప్రభాతవార్త:** పత్తికొండ ప్రాజెక్టు పరిధిలోని తుగ్గలి, మద్దికేర, పత్తికొండతో పాటు పలు అంగన్వాడీ కేద్రాలు సమయపాలన పాటించకుండా నిర్వహిస్తూనా న్నరు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3.30 వరకు కేంద్రాలు పని చేయాలి, అందుకు విరుద్ధంగా నడుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు, గర్భిణీలకు, బాలింతలకు, చినన పిల్లలకు ఇవ్వవలసిన పౌష్టికాహారం సరైన పద్ధతిలో ఇవ్వడంలేదనే చర్చించుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని, వారు క్యాంపుల పేరుతో విధులకు హాజరు కావడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ఇప్పటికైన సంభంధిత ఉన్నతాధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా నడిచేలా చూడాలని స్థానికులు కోరారు.

## టర్శికం తెగులుతో మొక్కజొన్న పంటలో తగ్గుతున్న దిగుబడి



**గోనెగండ్ల, డిసెంబరు 30, ప్రభాతవార్త :** టర్శికం తెగులు మొక్కజొన్న పంటను ఆశించిందని దీంతో మొక్కజొన్న పంట దిగుబడి తగ్గిపోతుందని ఏడీఏ మమమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత అన్నారు.మంగళవారం వేముగోడు గ్రామంలో మొక్కజొన్న పంటను సాగుచేసి పొలాలను వారు పరిశీలించారు.పంటకు టర్శికం తెగులు సోకిందనిఈ తెగులు వల్ల ఆకుపై ఎర్రటి మచ్చ ఏర్పడి తర్వాత అవిపెద్దవిగా మారి ఆకులు మొత్తం ఎండిపోతాయని అన్నారు.దీంతో దిగుబడి పూర్తిగా తగ్గపోతుందని తెలిపారు.ఈ తెలుగు నివారణకు ప్రొపికోనజోల్ ఒక మిల్లీ లీటరును ఒక లీటర్ నీటిలో కలుపుకొని ఆకులు బాగా తడిసెటట్లు పిచికారి చేయాలన్నారు.కత్తెర పెపుగు నివారణకు ఏమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కల సీడిలోమూడు నాలుగు చుక్కలు వేయాలన్నారు.దీంతో తెగులు నివారణ అవుతుందన్నారు.ఎమ్మిగనూరు డివిజన్‌లో దాదాపు 10వేల ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశారని వారు తెలిపారు.

## రత్నాపల్లి ఎంపిటిసి సభ్యురాలు గుండెపోటుతో మృతి



**వెల్దుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండలంలోని రత్నాపల్లి గ్రామ ఎంపిటిసి సభ్యురాలు చిన్న ముసలి లక్ష్మీదేవి(73) మంగళవారం గుండెపోటుతో మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.వైకాపా పార్టీకి చెందిన ఈమె మరణం పార్టీకి తీరని లోటని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఎంపిటిసి కుటుంబసభ్యులకు వారు తమ సంతాపం తెలియజేశారు. అదేవిధంగా గ్రామపెద్దలు, వైకాపా నాయకులు రత్నాపల్లి రమణారెడ్డి,భాస్కర్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఎంపిటిసి మరణవార్త విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల ఎంపిపి దేశాయి లక్ష్మీదేవమ్మ, వైకాపా జిల్లానాయకులు సమీర్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, కంగాటి రాంమోహన్‌రెడ్డి,పత్తికొండ నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి,సంతాపం తెలిపారు.

## రైల్వే ట్రాక్‌పై యువకుడి మృతదేహం



**మహానంది, డిసెంబరు 30, ప్రభాతవార్త:** గోపవరం నందిపల్లె మధ్యలో రైల్వేట్రాక్‌పై అనుమానస్పద యువకుని మృతదేహం గుర్తించినట్లు హెడ్‌కానిస్టేబుల్ కలీల్ తెలిపారు. మగంళవారం గోపవరం నందిపల్లె మధ్యలో ట్రాక్‌పై మృత దేహం ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించగా సిరివెళ్ల మండలం గంగవరం గ్రామానికి చెందిన గిద్దలూరు రాజ్ (23)గా గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విజ్ఞాన మందిరంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి



**కర్నూలు విద్య, డిసెంబరు 30, ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా నగరంలోని బి క్యాంపులోని ప్రసిద్ధి చెందిన విజ్ఞాన మందిరంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమం వైభవంగా నిర్వహించబడ్డాయి. తెల్లవారు జామున 4.30 గంటలకు ఉత్తర్‌ద్వార దర్శనం ప్రత్యేక పూజ కార్యక్రమంతో పాటు దనుర్మాస పూజలు భక్తుల దర్శనాలు నిర్వహించబడ్డాయి. వేల మంది భక్తులు దర్శించుకున్న ఈదేవాలయంలో సాయంకాలం అకర్శణీయంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మందిరం విద్యాలయం సంబంధించిన విద్యార్థులు పలు కోలాట కార్యక్రమాలు, భరత నాట్యం, చిన్న చిన్న నాటకాలు అందరి అలరించాయి. విజ్ఞాన మందిరం ప్రిన్సిపాల్ సరోజ విజ్ఞాన మందిరం విద్యాలయంలో విద్యార్థులకు భవద్గీత వంటి శ్లోకాలు విశేషంగా నేర్పించబడుతుందని తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీసత్యనారాయణ, శర్మ పాల్గొన్నారు.






## అల్లుగుండులో జనబాట కార్యక్రమం

**వెల్దుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏపిఎస్‌పిడిసిఎల్ డిఈ శేషాద్రి అన్నారు.మండలంలోని అల్లుగుండు గ్రామంలో మంగళవారం ఆయన వెల్దుర్తి మండల విద్యుత్ ఏఇ వెంకటేశ్వర్లు,జెఈ సాధనతో కలిసి గ్రామ ప్రజలతో పీర్లచావిడి వద్ద సమావేశం నిర్వహించారు.గ్రామంలో దెబ్బతిన్న విద్యుత్‌స్తంభాలు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని డిఈ తెలిపారు.ఇంకా ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమ సిబ్బందితో పరిష్కరిస్తామని ప్రజలతో అన్నారు.

# వెల్దుర్తి మండలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

**వెల్దుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరసద్గురుసాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశిపూజలు ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటిశ్రీధర్‌శర్మ అర్చకత్వమున నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్, వెల్దుర్తి ఎస్సై నరేష్,మాజీ ఎంపిపి, గ్రామపెద్దలు బొమ్మన దశరథరామిరెడ్డి, జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మనరమాకాంత్‌రెడ్డిలు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఆలయ లాంఛనాలతో వారికి స్వాగతం పలికి వేదపండితుల మంత్రాలతో స్వామి వారికి పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందించారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలవతో సన్మానించారు.ముందుగా వారు రామళ్ల కోట, శ్రీరంగాపురం గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు చేశారు. స్వామివారికి శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల నిర్వాహకులు జి.రమణాచలం, వాల్మీకిసంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వి.యం.గోపినాథ్ నాయుడు దంపతులతో పూజలు జరిపించి కళ్యాణం జరిపించారు.వెల్దుర్తి ఇఒ లక్ష్మీనాథ్ సైతం స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు



అన్నదానం, ప్రసాదం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇఒ లక్ష్మీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు చిరంజీవి, మధు పాల్గొన్నారు.

**--రామళ్లకోటలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తెదేపా నాయకులు...**

మండలంలోని రామళ్లకోట గ్రామంలో జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, వెల్దుర్తి సొసైటీ



అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, రామక్రిష్ణ ఆచారి, రామసా ్వమి,సుధాకర్‌గౌడ్‌తో కలిసి వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం వనం శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు .గ్రామపెద్దలు, తెదేపా నాయకులు వారిని శాలువలతో సన్మానించారు.

**--మదార్‌పురంలో వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు,కళ్యాణోత్స వం...**

మండలంలోని మదార్‌పురం గ్రామంలో వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని వెంకటేశ్వరస్వామికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై పూజలు చేశారు.స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది.ఆలయానికి వచ్చిన భక్తులందరికి అన్నదానం, తీర్థప్రసాదాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**--శ్రీరంగాపురం పాలుట్ల రంగస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు...**

మండలంలోని శ్రీరంగాపురం గ్రామ సమీపంలోని కొండపై వెలసిన పాలుట్ల రంగస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి గ్రామపెద్దలు,నిర్వాహకులు,భక్తులు జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు,వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఉత్స వమూర్తులతో సా ్వమివారికి కళ్యాణం జరిపించారు.భక్తులకు అన్నదానం,తీర్థప్రసాదాలు అందించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై నరేష్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

**ఆదోనిలీగల్, డిసెంబరు 30, ప్రభాతవార్త;** రాష్ట్ర రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1050 కొత్త బస్సులను మంజూరవుతున్నట్లు, అందులో కర్నూలు జిల్లాకు 50 కొత్త బస్సులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఆర్టీసీ సంస్థ ఎండీ ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం ఆదోని



ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా పరిశీలించి, ఉద్యోగులతో సమావేశమయ్యారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనం అనంతరం ఆదోని డిపోను సందర్శించి తనిఖీ చేశారు. ఆదోని డిపోలో ప్రయాణికులకు మెరుగైన సౌకరాయలు కల్పించడంతో పాటు బస్టాండుకు ప్రహారీగోడను నిర్మిస్తామన్నారు. కర్నూలు ల్లోకు 50 కొత్త ఎలక్ట్రికల్ నూతన బస్సులు వస్తున్నట్లు ఆయన తెలిపారు.



కార్గోసర్వీసును మరింత బలోపేతం చేస్తామన్నారు. బస్టాండులో ఆర్వో మినరల్ ప్లాంట్‌ను, మరుగుదొడ్లను మెరుగు పరుస్తామన్నారు. డిపో పరిధిలోని ఖాళీ స్థలాలను అర్హులైన వారికి లీజుకు ఇచ్చి ఆర్టీసీ ఆదాయాన్ని మ ఎరుగు పరుస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం వల్ల రూ.20 వేల కోట్లు భారం పడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1050 ఆర్టీసీ కొత్త బస్సుల్లో 1700 బస్సులు ఎలక్ట్రికల్ బస్సులు అని తెలిపారు. ఈ నూతన బస్సులు ప్రతిపాదన సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆర్టీసీకి ఆదాయం ప్రయాణికులేనన్నారు. ఇతర రాష్ట్రాల బస్సుల కంటే ఏపీలో ఆర్టీసీకి ఆదాయం పెరిగే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీ ఈడీఓ అప్పలరాజు, జోన్ ఈడీ పైడి చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.ఎస్.నాయుడు, ఆర్ఎం శ్రీనివాసులు, డీఎం రఫిక్, ఆదోని డీయస్పీ హేమలత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ఆదోని క్రైమ్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆదోని పట్టణంలోని తిరుమల నగర్ కాలనీలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచే స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో స్వామివారి దర్శనానికి సుమారు గంట సమయం పట్టింది. భక్తులు



క్యూలైన్లలో ఓపికగా వేచి ఉండి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తిరుమల నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక రూ.69,962లు రికవరీకి అధికారులు ఆదేశం

**అవుకు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ప్రాజెక్టు డైరెక్టర్



సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 21 గ్రామపంచాయతీల్లో ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పనులకు గాను రూ.9.42 కోట్లు ఖర్చు చేశారు. ఇందుకుగాను గత నెల 19వ తేదీ నుండి ఈనెల 26వ తేదీ వరకు తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో మస్టర్స్ కొట్టివేతలు, లెక్కింపుల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. పెనాల్టీలతో కలిపి మొత్తం రూ.69962లు రికవరీ చేయాలని అధికారులను అదేశించారు. అంబుడ్స్ పర్స న్ మద్దిలేటి, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ పరమేశ్వరుడు,అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నరేంద్ర కుమార్, ఎంపీడీవో రామకృష్ణ వేణి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ప్రకాష్ రావు, సామాజిక తనిఖీ బృందంతో పాటు ఉపాధిహామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు

**హొళగుంద, డిసెంబరు 30, ప్రభాతవార్త;** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని మండలంలోని దేవరగట్టులో వెలిసిన శ్రీశ్రీమాల సహిత మల్లేశ్వరస్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మహేష్‌స్వామి, మల్లయ్యస్వామి, ఆలయ కమిటీ ఛైర్మన్ వీర నాగప్ప ఆధ్వర్యంలో స్వామివారిని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహామంగళహారతి, కుంకుమార్చన, బండార్చన, బిల్వార్చన, ఆకుపూజ తదితర పూజలు చేపట్టారు. ఆంధ్ర నుంచే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



## దేవనకొండ-ఆదోని వరకు బస్సు సర్వీసులను నడపండి

**దేవనకొండ, డిసెంబరు 30, ప్రభాతవార్త;** దేవనకొండ నుంచి ఆదోని వరకు మాత్రమే బస్సు సర్వీసులను రెండు పూటలా నడపాలని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావులు కోరారు. మంగళవారం పత్తికొండ ఆర్టీసీ ప్రాంగణంలో సీపీఐ బృందం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ దేవనకొండ మండలం నుంచి నిత్యం ఆదోనికి రాకపోకల నిమిత్తం ప్రజలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుంటారన్నారు. ప్రస్తుతం ఆదోని వయా ఆస్పరి, దేవనకొండ మీదుగా కర్నూలుకు ఒకసారి మాత్రమే బస్సు సర్వీసు నడుపుతున్నారన్నారు. దీంతో ప్రయాణికులు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బస్సు కోసం వేచి చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతిరోజూ వందల సంఖ్యలో ఆదోనికి ప్రయాణం చేసేవారు తిరిగి వచ్చే సమయంలో పత్తికొండ మీదుగా దేవనకొండకు చేరుకుంటున్నారని, దీంతో మహిళలు, గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్పరి మీదుగా ఆదోనికి మాత్రమే బస్సు సర్వీసులు కనీసం రెండు పూటలైనా నడపాలని వారు కోరారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



## యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయండి

**కర్నూలు, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి :** జనవరి 5న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగే రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టుల సదస్సు ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు, పిలుపునిచ్చారు బుధవారం నాడు స్థానిక సిఆర్




భవన్ నందు ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్య్ర లక్ష్యంగా ప్రజలను చేతనం చేస్తూ బ్రిటిష్ వలస పాలన మాకు వద్దంటూ పోరాడేందుకు 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడిందని ప్రారంభంలోనే అనేక కుట్ర కేసులను ఎదుర్కొని అనేకమంది యంగ్ కమ్యూనిస్టులు స్వాతంత్రం కోసం పోరాటం నిర్బంధాలను అనుభవించి ప్రాణాలు అర్పించిన చరిత్ర సిపిఐది అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య గుజ్జుల పాల్గొంటున్నారని ఈ సదస్సులో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉపాధి హక్కుల కోసం స్వాతంత్ర పోరాట అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి సదస్సు నిర్వహించడం జరుగుతుం దని ఈ సదస్సుకు జిల్లాలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, జిల్లా సమితి సభ్యులు రాజు, నగర నాయకులు చంటి, శ్రీకాంతు, కృష్ణ చిన్న పాల్గొన్నారు.

## మండలంలో సామాజిక తనిఖీ ప్రారంభం

**మంత్రాలయం, డిసెంబరు 30, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి నేటి నుంచి సామాజిక తనిఖీ ప్రారంభమవుతున్నట్లు ఏపీఓ భక్తవత్సలం అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో టీఏలు, ఎఫ్ఏలకు ప్రత్యేక సమావేశం ఎస్ఆర్పీ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్ఆర్పీ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో 19 రౌండ్ల పనులకు చెందిన రికార్డులను పరిశీలన చేశామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 1353 పనులకు గానూ రూ.7.28 కోట్ల పనులను తనిఖీ చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి వివరాలు తెలియజేస్తామన్నారు.ఇన్‌చార్జి ఈసీ రామ్మోహన్‌రెడ్డి,టీఏలు వితేంద్రారెడ్డి,రఘువీర్‌నాయుడు, లక్ష్మన్న పాల్గొన్నారు.



## క్షమాపణ, ప్రేమ పరిచయం చేసిన దేవుడు యేసుక్రీస్తు

**మంత్రాలయం, డిసెంబరు 30, ప్రభాతవార్త;** ప్రపంచ మానవాళికి క్షమాపణ, ప్రేమను పరిచయం చేసిన దేవుడు ఏసుక్రీస్తు మాత్రమే నని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని



మాధవరం టీడీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పాస్టర్ల దంపతులకు నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాస్టర్‌లకు రూ.51 కోట్లు గౌరవ వేతనాలను సీఎం చంద్రబాబు విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. కోసిగిలో పాస్టర్ల సమావేశం నిర్వహించడానికి ఐదు సెంట్ల స్థలం కేటాయిస్తామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తమకు తెలియజేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాస్టర్‌లకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, చావడి వెంకటేష్, చంద్ర, పవన్ పాల్గొన్నారు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**నంద్యాల, డిశంబరు 30, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నఅన్ని వైష్ణ వ అలయాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్స వాలుఘనంగా నిర్వమించారు. మూడు నామాలు కలవాడైనశ్రీ మహా విష్ణువును దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి బారులుతీరారు. క్యూలైను ఉండి స్వామి వారిని దర్శించుకుని అయన కృప పాత్రులు అయ్యారు.



## పాండురంగస్వామిని దర్శించుకున్న కాటసాని సతీమణి

**కోవెలకుంట్ల, డిశంబరు 30, ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకుని కోవెలకుంట్ల పట్టణంలో వెలసిన శ్రీపాండురంగస్వామి ని మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మదర్శించుకుని పూజలు చేశారు. వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకుని కోవెలకుంట్ల పట్టణ ప్రజల ఇలవేల్పు అయిన శ్రీపాండురంగ స్వామి దేవాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ఉదయానే వచ్చిన పూజలు చేశారు ఈమె వెంట సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి చిక్కెపల్లె ప్రసాదరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి ఉన్నారు.



## మూడు రోజుల్లో తుంగభద్ర జలాశయం 18వ గేటు బిగింపు

**హొలహర్వి, డిసెంబరు 30, ప్రభాతవార్త;** తుంగభద్ర జలాశయం గేట్లు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంగళవారం తుంగభద్ర జలాశయం చైర్మన్ పాండే గేటు నిర్మాణం పనులు పరిశీలించారు. గేట్లు నిర్మాణం పనితీరు, గేట్ల తయారీ నాణ్యత తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు. ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం గేట్లు పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. 33 గేట్లకు గానూ రూ.55 కోట్లు నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గేట్లు కాలం చెల్లిపోవడంతో ఇంజనీరింగ్ సలహాల మేరకు డ్యాం గేట్లు మార్చి కొత్త గేట్లు





ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త గేట్లు నిర్మాణం పనులను గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ సంస్థకు అప్పగించడం జరిగిందన్నారు. గేట్లకు బేరింగులు జపాన్ నుంచి దిగుమతి చేయడం జరిగిందన్నారు. 33 గేట్లకు గానూ 396 బేరింగుకు రూ.2.50 కోట్లు నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గేట్లు ఎత్తడం దించడంలో బేరింగులు కీలకమన్నారు. మూడు, నాలుగు రోజుల్లో 18వ గేటును అమర్చడం జరుగుతుందన్నారు. జూన్ ఆఖరిలోపు గేట్లు అమర్చడం పూర్తి అయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఆయన వెంట టీబీ డ్యాం బోర్డు సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ఎస్ఈ నారాయణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ జ్ఞానేశ్వర్, జేఈ కిరణ్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వైష్ణవాలయాలు

**క్రిష్ణగిరి, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మండల పరిదిలోని అన్ని గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మం గళవారం రోజు ఏకువజామునుంచే వైష్ణవ దేవాలయాలదర్శనానికి భక్తులు బారులు తీరారు. ఈరోజున స్వామి వారిని



ఉత్తరద్వారము నుంచి దర్శనం చేసుకుంటే కోరిన కోరికలు తీరడంతో పాటు మనకు అష్టశ్వర్యాలు సిద్ధిస్తాయని హిందువుల అపార నమ్మకం అందుకే ఈ పర్వదినాన అందరు దైవదర్శనానికి తరలి వచ్చారు. కర్లకుంట వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉత్తరముఖంగా ఉండటంతో మండలంలోని ప్రముఖులు రాజకీయ నాయకులు డోన్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార, రాజకీయ నాయకులు స్వామి వారి దర్శనానికి తరలి వచ్చి స్వామి వారి సేవలోతరిం చారు.వచ్చిన భక్తులకు ఆలయ కమిటీసభ్యులు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంను చేపట్టారు. మండలంలోని కంభాలపాడు, చుంచు ఎర్రగుడి, బావనదొడ్డి, చిట్యాల, తొగర్చెడు, క్రిష్ణగిరి, తొగదొడ్డి, ఎరుకలచెర్వు, కోయిలకొండ, తదితర గ్రామాల్లో వైభవంగా జరిగాయి.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**తుగ్గలి,డిసెంబరు 30,ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, భాధ్యతాయుతంగా జరుపుకోవాలని పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్ తెలిపారు. డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు, టపాసులు, నిషేధిత వస్తువుల వినియోగం నిషేదమని ఆయన స్పష్టం చేశారు. యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం, రహదారులను బ్లాక్ చేసివేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవనిఇ హెచరిఇంచారు. అలాగే రా ్యష్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించ వాహనాలు నడిపితే సీజ్ చేసి చట్ట పరమైన చర్యలు ఉంటాయనానరు. ముఖ్యంగా తల్లిదండ్రులు రాత్రి వేళ్ళలో తమ పిల్లలు ఎక్కడ ఉన్నారనే విషయాన్న గమనించి వారిని బయట తిరగకుండా నియంత్రించాలని సి.ఐ.సూచించారు.



## నాటు సారా పట్టివేత

**నందికొట్కూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో నందికొట్కూరు శికారిపేటకు చెందన నీలి శికారి సురేష్ అనే వ్యక్తి నాటు సారా అమ్ముతుండగా అరెస్టు చేసి అతని నుండి 10 లీటర్ల నాటుసారా భాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై వి.మణికంఠ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## నందికొట్కూరు ఆర్టీసీ డిపోకు మేనేజర్ కావాలి

**నందికొట్కూరు,డిసెంబరు 30, ప్రభాతవార్త:** గత ఆరు నెలలుగా నందికొట్కూరు ఆర్టీసీ డిపోకు మేనేజర్ లేక పోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. వివిధ గ్రామాలకు వెళ్ళేందుకు ఉద్యోగులు తమ ద్విచక్ర వాహనాలను బస్టాండులో పెట్టేందుకు స్టాండు లేక పోవడంతో వాహనాలను బస్టాండు లోపల ఎక్కడ పడితే పెడుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న కాంట్రాక్టర్‌కు నష్టం వచ్చిందని టెండరును రద్దు చేసుకున్నాడు, తిరిగి అధికారులు ఎక్కడలేని నిభంధనలను పెట్టడంతో ఎవరు ముందుకు రావడం లేదు, అలాగే బస్టాండులో హోటల్ మూతపడి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే వారు కరువయ్యారు. ఆర్టీసీ అధికారులు ఇష్టాను సారంగా అద్దెలు నిర్ణయించడంతో ఎవరు ముందుకు రావడంలేదని వచ్చినా అధికారులు నిభంధనల పేరుతో తిరస్కారిస్తున్నారని దీంతో ఏడాదికి ఆర్టీసీ కొన్ని లక్షల రూపాయలు ఆదాయాన్ని కోలుపోతోందని షాపుల యజమానులు అంటున్నారు. డిపోను పర్యవేక్షించాల్సిన అధికారి దాదాపు 8 నెలలుగా లేక పోవడంతో కిందిస్థాయి అధికారులే చూస్తున్నారు. వీరు ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఇన్‌చార్జ్ మేనేజర్‌గా ఉన్న ఆత్మకూరు మేనేజర్ వద్దకు ఫైళ్ళను మోసుకెళ్ళాలి, ఒకప్పుడు దాదాపు 100 బస్సులతో జిల్లాలోనే మంచి పేరు ఉన్న నందికొట్కూరు డిపో నేడు సమస్యలతో కొట్టుకు మిట్టాడుతుంది. కావున ఇప్పటికైన నియోజకవర్గం ఎమ్మెల్యే జోక్యం చేసుకొని డిపో మేనేజర్ ఏర్పాటు అయ్యేలా చేసి, బస్టాండులో నెలకొన్న సమస్యలపై సమీక్షించి నందికొట్కూరు ఆర్టీసీ డిపోకు పూర్వ వైభవం వచ్చేలా చూడాలని ప్రయాణికులు, ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## గోవిందా నామంతో మారు మ్రోగిన గ్రామాలు

**మిడుతూరు, డిసెంబరు 30, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవి అలయంలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి, దేవనూరు గ్రామంలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురష్కారించుకొని భక్తులు ఉత్తర దారం గుండా ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు.



ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, మహా మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉత్తర ద్వారం నుండి ప్రవేశం కల్పించడంతో భక్తులు ఓం నమో వేంకటేషా అంటు నామం పలుకుతు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహాక కమిటీ వారు అన్ని సౌకర్యాలు కల్పించారు. భూమా కృష్ణమోహన్‌రావు, కాతా రమేష్‌రెడ్డి, కటకం సత్యమయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున, మధు, మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్లోకా స్కూల్‌లో వైకుంఠ ఏకాదశి విశిష్టత కార్యక్రమం

**నందికొట్కూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:** శ్లోకా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం వైకుంఠ ఏకాదశి విశిష్టత కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను వివరించే పసంగాలు, భక్తిగీతాలు, విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. పాఠశాల ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, డైరెక్టర్లు కవిత, శ్రీదేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నషా ముక్త్ యువ వికషిత్ భారత్ కార్యక్రమం

**మిడుతూరు,డిసెంబరు 30,ప్రభాతవార :**

సమాజంలో యువత తెలిసి తెలియని వయస్సులో మత్తు మందుకు భానిసలవుతున్న క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్ర మైన మిడుతూరులోని శ్రీలక్ష్మీచెన్నకేశవ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ బింగి శివకిరణ్ చే నషా ముక్త్ వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతు యువత చెడు వ్యసనాల వల్ల జీవితం ఎలా నాశనం అవుతందో వివరించారు. విద్యార్థులచే చెడువ్యసనాల జోలికి వెళ్ళము అని ప్రతిజ్ఞ చేయించారు. బజరంగ్దళ్ ప్రఖండ కార్యదర్శి ఆర్.నవీన్‌కుమార్, ప్రఖండ ప్రముఖ్ పాణ్యం నరేంద్ర, బజరంగ్దళ్ మిడుతూరు ఖండ ప్రముఖ్ దేశెట్టి మద్దిలేటి, బజరంగ్దళ్ కార్యకర్తలు ప్తేల కృష్ణ, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు సిలివేరి వెంకటేష్, సాంస్కృతిక పండిత్ రామ్మోహన్ పాల్గొన్నారు.



## అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్య ఉపాధికై ఉద్యమిద్దాం

**ఆలూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:** అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్య,ఉపాధికై ఉద్యమిద్దామని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపు నిచ్చారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగు చుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా మంగళవారం పట్టణంలోని బాలికల పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాశీం జెండాను ఎగురవేశారు. మండల కార్యదర్శి కెంజడప్ప, మైనా మాట్లాడుతు స్వాతంత్రోద్యమ స్ఫూర్తి భగవత్ సింగ్ వార సత్వంతో ఎస్ఎఫ్ఐ అధ్యాయనం, పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిందన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామం, సోషలిజం లక్ష్యాలకై అలుపెరగని పోరాట పయనంలో ఎస్ఎఫ్ఐ 55 ఏళ్ళు పూర్తి చేసుకుందని అందరికి నాణ్యమైన విద్య, ఉపాధి అందాలని కోరుకుందని, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడుస్తున్న విద్య అందని ద్రాక్షగా మారిందని వారు విమర్శించారు. మాజీ జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన్, మండల నాయకులు బసవరాజు, హానుమంతు, ఖాజా, యశ్వంత్, ఉదయ్, మణి, డాకేనాయక్ పాల్గొన్నారు.




## విద్యార్జులకు భోజన ప్లేట్లు పంపిణి

**ఆలూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని హత్తి బెలగల్ నందు ఆది, ఆంధ్ర పాఠశాలలోని విద్యార్థులకు సామాజిక కార్యకర్త హత్తిబెలగల్ కమలాకర్‌నాయుడు భోజన ప్లేట్లను బహుకరించారు, మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు నేటి బాలురే రేపటి భారత పౌరులు అని ఉద్ఘాటించారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంధిస్తుందని కావున మీరు శ్రద్దగా చదువుకొని భవిషత్తులో మంచి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, గీత, భాగ్యమ్మ, నాగరాజు, సూర్యనారాయణ, సురేంద్ర, ఎస్ఎంసి ఛైర్మన్ సురేష్ పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల వలన యువత జీవితం నాశనం

**నందికొట్కూరు,డిసెంబరు 30,ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే తమ విలువైన జీవితం నాశనం అవుతుందని సెట్కూరు సీఈఓ డాక్టర్.కె.వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీనంది జూనియర్ కళాశాలలో జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్కూరు ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వ్యసనం.. దాని పర్యావసానాలు..సైబర్ క్రైమ్ అనే అంశాలపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఈఓ మాట్లాడుతు మత్తు పదార్థాలు యువత జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతూ వారిని పెడదారిన పడేలా చేయడంలో మాదకద్రవ్యాలు ముందంజలో ఉన్నాయని, సమాజానికి చీడగా తయారు అయిన మత్తు పదార్థాల నివారణకై ప్రతి ఒక్కరు నడుముబిగించాలన్నారు. సిగరెట్టు, మద్యపానం సేవించడం వంటి వాటని ఫ్యాషన్‌గా అలవాటు చేసుకుంటున్నారని అవే ముదిరిపోయి డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని, డ్రగ్స్ తీసుకోవడం వలన మెదడు మొద్దుబారి పోతుందని, గుండె కాలేయం మొదలగు అవయవాలు దెబ్బతింటాయని, రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని కావున విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. జూనియర్ ఎంప్లాయిమెంట్ అధికారి సోమశివారెడ్డి మాట్లాడుతు డ్రగ్స్ మత్తు పదార్థాలు వినియోగించిన లేదా సరఫరా చేస్తు దొరికిన వారికి కఠిన శిక్షలు పడుతాయని, డ్రగ్స్ అమ్ముతున్నట్లు మీకు తెలిస్తే 1972 సమాచారం ఇవ్వాలని మీ పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్, సెట్కూరు సూపరింటెండెంట్ డి.శ్యాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆటో బోల్తా - స్వల్పగాయాలు

**పాములపాడు, డిసెంబరు 30, ప్రభాతవార్త:** ఆటో బోల్తాపడి దాదాపు 20 మంది చిన్నారులకు స్వల్పగాయాలు అయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు పాములపాడు మండలం రుద్రవరం గ్రామానికి చెందిన కోలాటం వేసే 20 మంది చిన్నారులు వైకుంఠ ఏకాదశి సందర్భంగా గడివేముల మండలం గడిగరేవులకు ఆటోలో వెళ్తుండగా పాములపాడు, మిట్టకందాల మధ్య ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో చిన్నారులందరికి స్వల్పగాయాలు అయ్యాయి. తక్షణమే స్థానికులు 108 ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

**హొలహర్వి, డిసెంబరు 30, ప్రభాతవార్త;** న్యూ ఇయర్ (నూతన సంవత్సరం) వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని హొలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు ప్రజలకు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుధవారం రాత్రి న్యూ ఇయర్ వేడుకల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా పేల్చడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ స్టంట్ డ్రైవింగ్ చేస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గోవర్ధన్, అశోక్, అయ్యస్వామి పాల్గొన్నారు.



# సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు : జిల్లా కలెక్టర్

**- మాచాపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**
**- గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసకున్న కలెక్టర్**



**దేవనకొండ, డిసెంబరు 30, ప్రభాతవార్త;**
అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మాచాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఒకేఒక్క చిన్నారి ఉండడంతో ఉదయం 9;30 గంటలవుతున్నా ఎందుకు పిల్లలు కేంద్రంలో లేరా అని అంగన్‌వాడీ టీచర్‌ను ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న ఆ పాపకు ఏ, బీ, సీలు కూడా చెప్పలేకపోవడంతో పిల్లలకు ఏమి పాఠాలు నేర్పిస్తున్నారని కలెక్టర్ అంగన్‌వాడీ టీచర్‌ను ప్రశ్నించారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించక పోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పనితీరు మార్చుకోవాలని, సక్రమంగా విధులు నిర్వహించని అంగన్‌వాడీ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరుగుదొడ్లను యాసిడ్‌తో శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. సచివాలయానికి సిబ్బంది సక్రమంగా వస్తున్నారా?,



ప్రతిరోజూ పారిశుద్ధ సిబ్బంది ఇంటి వద్దకి వచ్చి చెత్త సేకరణ చేస్తున్నారా అని గ్రామస్తులను ఆరా తీశారు. పెన్షన్ ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారని, పెన్షన్ ఇచ్చే సమయంలో డబ్బులు వసూలు చేయడం లేదని, సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని కలెక్టర్‌కు గ్రామ ప్రజలు తెలియ జేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఐసీడీఎస్ పీడీ విజయ, సీడీపీఓ మద్దమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూఇయర్ వేడుకలు.. సంతోషంగా జరుపుకోవాలి

**- 30 పోలీస్‌యాక్టు అమలులో పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**

**నంద్యాల, డిసెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధిః**
న్యూఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని, 30 పోలీస్ యాక్టు అమలులో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొన్నారు. న్యూఇయర్ ఈవెంట్స్ జరుపు కునేవారు ముందుగా పోలీసులు అనుమతి తీసుకోవాలన్నారు. మరికొన్ని గంటల్లో కొత్త ఏడాది 2026నకు గ్రాండ్‌గా వెల్‌కం చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య న్యూఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకోవడానికి యువత సమాయత్తమవుతుంది. వేడుక కార్యక్రమాలు నిర్వహించేవారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గంటల తరువాత వాడరాదు సుప్రీంకోర్టు అర్డర్ ప్రకారం). పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టనున్నందున



అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. బార్లు మరియు వైన్‌షాపులు నిర్ణీత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటార్ బైక్‌ల సైలెన్సర్ తీసివేసి అధికశబ్దం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు. వాహనాలపై అధికవేగంతో ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. అకతాయిలు మితిమీరి ప్రవర్తిస్తే యువతను రోడ్‌లపై చిందులు తొక్కె మందుబాబులను ఇష్టానుసారంగా వాహనాలు నడిపేవారిని చిత్రీకరించేందుకు విడియో కెమెరాలు మరియు డిజిటల్ కెమెరాలను ఉపయోగిస్తున్నాం. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తు న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నరసింహ స్వామికి ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**బనగానపల్లె డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
పట్టణ శివారులో ఉండే భానుముక్కల గ్రామము నందు రవ్వల కొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు మంగళవారం ముక్కోటి ఏకాదశి వైభవంగా జరిగిందని, ఆ దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణ కర్త,ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలియజేశారు. పావన లక్ష్మి నరసింహ మూర్తి మాట్లాడుతూ తెల్లవారుజాము నుండి అభిషేకాలు, తులసి దళాలతో అర్చనలు, తులసి మాల, పూలమాల ప్రత్యేక పూజలు పుట్టుసిలకు, పుట్టకు స్వయంభూ శివలింగంకు, నవ నరసింహలు నవగ్రహాలకు, బ్రహ్మంగారికి జరిగాయని ఆయన తెలియజేశారు. అన్ని దేవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం జరిగితే! ఇక్కడ ఉత్తరము మెట్ల నుండి దర్శనం చేపించినట్లు, ఆయన తెలియజేశారు. నంద్యాల నుండి వేణుగోపాల్, ఆవుకు నుండి శంకర్ వారి కుటుంబ సభ్యులు, బనగానపల్లె నుండి శివయ్య స్వామి,అంకమ్మ మొదలగువారు స్వామివారిని ఉత్తరము మెట్ల ద్వారా దర్శనం చేసుకొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని, ఆయన తెలియజేశారు. ఇక్కడ దక్షిణ , హుండీ చందాలు లేకుండానే దేవస్థానం నడుపుతున్నట్లు చెప్పారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు,ఆయన తెలియజేశారు.

## ఘనంగా.. ముక్కోటి ఏకాదశి వేడుకలు



**డోను రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
డోను పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశినీ పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల నుండి సుప్రభాత సేవలు ధనుర్మాస పూజలు లలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారు పట్టణంలో ఉన్నందున ట్రాఫిక్ సమస్య రాకుండా డోన్ డి.ఎస్.పి పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు అర్బన్ సీఐ ఇంతియాజ్ భాషా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు అదేవిధంగా తిరుపతి దేవస్థానాన్ని తిలకించే విధంగా డోన్ మండలంలోని ఆవుల దొడ్డి గ్రామ సమీపంలో కొండ ప్రాంతంలో వెలిసిన గోవింద మల్లికార్జున స్వామి ఆలయాలు వీక్షించేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి అనేకమంది భక్తులు పెళ్లి పూజలు చేయించుకున్నారు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రూరల్ సీఐ రాకేష్ ఆధ్వర్యంలో ఎస్సై మమత పోలీస్ సిబ్బందితో గట్టి బంధం ఏర్పాటు చేశారు కొండ ప్రాంతంలో ఉన్నందువల్ల అక్కడికి వచ్చిన భక్తులకు వేల మందికి గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా చూసినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు

## శ్రీనివాసుని సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు



**మంత్రాలయం టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం గ్రామంలో గల పాతవూరు లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, కాచాపురం సర్పంచ్ వై. జయమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు వైకుంఠ ద్వారం ద్వారా ప్రవేశించి ప్రదక్షిణలు చేసి స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే వారికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వెంకటేష్, బొజ్జప్ప, రవీంద్ర, మల్లికార్జున గౌడ్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అభివృద్ధికి.. నిధులు కేటాయించండి

**- ఆర్టీసీ ఎండీకి టీడీపీ ఇన్‌చార్జి వినతి**
**- సానుకూలంగా స్పందించిన ఎండీ**
**మంత్రాలయం, డిసెంబరు 30, ప్రభాతవార్త;**
మంత్రాలయం ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావును విన్నవించారు. మంగళవారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు మంత్రాలయంకు వచ్చిన సందర్భంగా రాఘవేంద్రరెడ్డి ఎండీని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మాట్లాడుతూ



మంత్రాలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కావునా వివిధ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారన్నారు. కావునా భక్తులకు అవసరమైన కనీస వసతులైన తాగునీటి కుళాయిలు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, ఎక్కువ మొత్తంలో ఆర్టీసీ బస్సులు, బస్టాండులో విద్యుత్ లైట్‌లు, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకుగానూ ఎండీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు రాకేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు వరదరాజులు, ఎస్ఎంసీ చైర్మన్ నాథానియేలు, గుడిసె రాజన్న, శివ, పవన్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా.. వైకుంఠ ఏకాదశి వేడుకలు



**కోవెలకుంట్ల, డిశంబరు 30, ప్రభాతవార్త :**
పట్టణములో వెలసిన పాండురంగ విఠలేశ్వర స్వామి దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగాగాంగ వైభవము నిర్వహించారు. ఉదయము



3గంటల నుండే మహిళలకు క్యూలైనులో కనిపించారు. దేవాలయం వద్ద నుండి కిలో మీటరు దూరము పొడవున బీరు తీరి స్వామి దర్శించుకున్నారు. వారికి అలయ అర్చకులు తీర్థ ప్రసాదులు అందించారు. క్యూలైను సహకరించాలన పిఎ అలమ దర్మకర్త చిన్న వెంకటసుబ్బారెడ్డి వైయస్ చైర్మన్ కరిమద్దెల నాగేంద్రకుమారు. పెనుగొండ రాజశేఖరు, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి పర్యవేక్షించారు. పండుగ సందర్భముగా ఎలాంటి అవాంచనీ సంఘనటు జరుగు కుండా సిఐ హనుమంతు నాయక్ సారథ్యంలో బందోబస్తు నిర్వహించారు

# ఈ రోజున రక్షించండి రేపు సురక్షితం చేయండి

**: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కార్యదర్శి, బి.లీలా వెంకట శేషాద్రి**

**కర్నూలు డిసెంబర్ 30 ప్రభార్త వార్త లీగల్ :**
న్యాయ సేవాధికార సంస్థ " ఈ రోజున రక్షించండి రేపు సురక్షితం చేయండి " అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని వాటిలో సంబంధిత అధికారులు అందరూ భాగస్వాముల కావాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కార్యదర్శి, బి.లీలా వెంకట శేషాద్రి పిలుపునిచ్చారు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కార్యదర్శి, బి.లీలా వెంకట శేషాద్రి మంగళవారం న్యాయ సేవా సదన్ నందు జిల్లాస్థాయి అధికారులతో " పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు " నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని దుర్బర వర్గాలలో పర్యావరణ చట్టపరమైన అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేయాలని, ప్రజలకు నీటి కాలుష్యం మరియు శబ్ద కాలుష్యం, నేల కాలుష్యం మరియు ఫ్యాక్టరీలో వ్యర్థాల దుర్వినియోగం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీధర్ బాబు, రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఆఫ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ లాలెప్ప, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాటర్ సప్లై వెంకట సాయి కిషోర్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, ట్రాఫిక్ సి ఐ. మన్సురుద్దీన్ పాల్గొన్నారు. ఐఏఎల్ డైరీ, కాలెండర్ ఆవిష్కరణ.. జిల్లా కోర్టు ఆవరణంలోని లోక్ అదాల త్ కార్యాలయం నందు భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) నూతన డైరీ కొత్త సెక్షన్ లక్ సంబంధించిన పుస్తకం క్యాలెండర్ ల ను భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్ )జాతీయ ప్రధాన కార్యదర్శి బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ పంపించిన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సెక్రెటరీ బి .లీల వెంకట శేషాద్రి హాజరై నూతన డైరీ నూతన చట్టాలకు సంబంధించిన పుస్తకం క్యాలెండర్ ను ఆవిష్కరిం చారు. మాట్లాడుతూ న్యాయవాదులకు ఎంతో ముఖ్యమైనది డైరీ అని ప్రతిరోజు వాయిదాలకు సంబంధించినటువంటి రాసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మార్పు చేసినటువంటి బి.ఎన్.ఎస్,



బిఎన్ఎస్ఎస్ , బిఎస్ఎ, కొత్త సెక్షన్లకు సంబంధించి నటువంటి పుస్తకం క్యాలెండర్ ను భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) రాష్ట్ర కమిటీ పంపిన మేరకు న్యాయవాదులకు సంబంధించి నటువంటి చాలా మంచిదని ఆయన అన్నారు. ముఖ్య అతిథులుగా భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు ,జిల్లా కార్యదర్శి బి.ఎస్ .రవికాంత్ ప్రసాద్ జిల్లా కోశాధికారి పీ.దస్తగిరి జిల్లా సహాయ కార్యదర్శి షేక్ షఫీ హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ అండ్ జూనియర్ న్యాయవాదులు ఏ .మాదన్న బి. చంద్రుడు,నాగేంద్ర నాథ్ యాదవ్ ,రమణయ్య , బద్దల్ లక్ష్మీనారాయణ ,జీవన్, సుబ్బ నరసయ్య, జాస్మిన్, జయంతి సెమీనా, యశ్వంత్ జి. శ్రీనివాసులు ,పవన్ కుమార్, మహేష్ ,రఫీ ,ఖాద్రి, తిరుపతయ్య, కోటి, రాజేష్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు30,ప్రభాతవార్త :**
శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సుండిపెంట టుటౌన్ సిఐ జి.సుబ్బారావు తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపధ్యాంలో ప్రబాతవార్తతో మాట్లాడుతూ కాలనీలో నాటుసారా అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదే విధంగా స్కూల్లు,కాలేజీల వద్ద అకతాయిలు ఈవిటిజింగుకు పాల్పపడితే తగిన విధంగా బుద్ధి చెప్పడం జరుగుతుందని




అన్నారు.మైనర్లు ద్విచక్ర,పోర ‾ వీలర ‗ డ్రైవింగ్ చేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని చెప్పారు.వాహానాదారులు తప్పకుండా డ్రైవింగ్ లైసన్సులు కలిగిఉండాలని,హెలిమెంటు దరించి వాహనం నడపాలని తెలిపారు.డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెలగాలని పేర్కన్నారు.కాలనీలో ఎవరైన అ సాంఘిక కార్యకలపాలకు పాల్పడితే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారాన్ని పోలిసులకు ప్రజలు తెలియపరచి సహకరించాలని అన్నారు.

## వనంశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు



**వెల్దుర్తి,డిసెంబర్30,ప్రభాతవార్త :**
వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామంలోని వనంశ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామిని మంగళవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఆమె ఆలయానికి చేరుకోగానే గ్రామ వైకాపా నాయకులు మాధవస్వామి,రాధాక్రిష్ణారెడ్డితో పాటు గ్రామపెద్దలు సాదరంగా ఆహ్వనించారు.వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి వనంశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామికి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా క్రిష్ణగిరి మండలం కర్లకుంట గ్రామంలో తిరుమలరాయుడుస్వామిని సైతం ఆమె దర్శించుకొని పూజలు చేశారు.కలియుగదైవమైన వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆమె ఆ స్వామిని వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మ,కంగాటి రాంమోహన్‌రెడ్డి,రామళ్లకోట మాధవస్వామి, రామయ్య,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,రాధాక్రిష్ణారెడ్డి,నర్సాపురం క్రిష్ణారెడ్డి,క్రిష్ణాపురం యల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత భూముల అర్జీలు ఆఫీసు నందు సమర్పించవలెను

**కర్నూలు అర్బన్ డిసెంబరు 30 ప్రభాతవార్త :**
నిషేధిత భూముల జాబితా మరియు చుక్కల భూముల సమస్యలకు సంబంధించి ఈ రోజు యాపర్లపాడు గ్రామం 112 పర్ల19 నాయకల్లు9 చెట్ల మల్లాపురం3 మొత్తం 143 అర్జీలు స్వీకరించ్నడ జరిగినదనీ, కల్లూరు మండల తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. తర్వాత పూర్తి విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించడం జరుగుతుందనీ తెలిపారు. రేపు స్పెషల్ క్యాంపెయిన్ డే సంబంధించి చివరి రోజు ఏదైనా గ్రామం, షెడ్యూల్ తేదీలలో ఇవ్వక పోయినప్పటికీ రేపు తహసిల్దార్ కార్యాలయం కల్లూరు నందు సమర్పించి రసీదు పొందగలరు. ఇప్పటివరకు కల్లూరు మండలానికి సంబంధించి 315 అర్జీలు రావడం జరిగినదనీ, రేపు స్పెషల్ క్యాంపెన్ డే చివరి రోజు కావున, ముందు తేదీలలో ఎవరైనా అర్జీ ఇవ్వనట్లయితే రేపు ఇచ్చి, రసీదు పొందగలరనీ తెలిపారు.



## వీఆర్వో పై.. అసభ్య దూషణ చేసిన.. మండల అధ్యక్షుడు శివప్ప

**: భూ రికార్డులలో పేరు మార్పుకు రాజకీయ ఒత్తిడి**
**: రెవెన్యూ కార్యాలయంలో వివాదం**



**ఆదోని,క్రైం డిసెంబర్ 30, ప్రభాతవార్త :**
రెవెన్యూ రికార్డులలో భూములకు సంబంధించి పేర్లు మార్పు జరగడం సర్వసాధారణం. అలాంటి వివాదం తాజాగా ఆదోని మండలంలో జరిగింది. అయితే ఓ అధికార పార్టీ నాయకుడు చెప్పిన విధంగా పేర్లు మార్పు చేయకపోవడంతో.. కార్యాలయంలో అసభ్య పదజాలంతో హంగామా చేశారు. ఆదోని మండలం దొడ్డన గిరికి చెందిన వ్యక్తికి సంబంధించిన భూమి రికార్డులలో పేర్లు మారాయి. అయితే సదరు మల్లయ్య అనే వ్యక్తి పేరును తిరిగి రికార్డులలో చేర్చాలని అక్కడి మండల స్థాయి నాయకుడు వీఆర్వోను.. ఆపై అధికారిని.. ఆపై అధికారిని కోరారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు సదరు పేర్లు మారాయని.. ఇప్పుడు మీరు చెబితే మార్చడానికి కుదరదని అక్కడి విఆర్ఓ చెప్పాడు. అందుకు ఆగ్రహించిన ఆ నాయకుడు ప్రభుత్వం మాది.. అధికారం మాది.. మేము చెప్పిందే శాసనం.. అనే రీతిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికి సదరు విఆర్ఓ అంగీకరించకపోవడంతో అసభ్య పదజాలంతో తీవ్రస్థాయిలో నేర్చుకోబడ్డాడు. పత్రికల్లో రాయటానికి వీలులేని స్థాయిలో బూతుల పంచాంగం విప్పాడు. దీంతో సదరు ఉద్యోగులు, అధికారులు నివ్వర పోయారు. కార్యాలయంలోని ఇతరులు సైతం సదరు నాయకుడి మాట తీరుకు నివ్వెర పోయారు.

ఆదోని మండల కార్యాలయంలో జరిగిన ఈ వివాదం రెవెన్యూ వర్గాలలో ఆగ్రహం రేపుతోంది. కాగా ఇలా భూముల రికార్డులు మార్పు చేయడం రెవెన్యూ వారికి కొత్తనా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. తమకు సంబంధించిన భూముల పేర్లు తమకు తెలియకుండానే చాలా మార్చారని మరికొందరు విమర్శిస్తున్నారు. అలాంటి విషయాలపై ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఎన్నో పర్యాయాలు ఫిర్యాదులు కూడా చేశామంటున్నారు. ఏది ఏమైనా భూమి రికార్డుల పేర్లు మార్పుపై ఈరోజు ఒక నాయకుడు వివాదం రేపాడు. అనే విషయం తప్పే.. కానీ ఇలా భూమి రికార్డుల పేర్లు మార్చే విధానాన్ని కొందరు రెవెన్యూ ఉద్యోగులే అలవాటు చేశారని విమర్శలు బహిరంగంగా విమర్శిస్తున్నాయి. ఏది ఏమైనా ఈ వివాదం ఇలాగే వదిలేస్తే రెవెన్యూ ఉద్యోగుల ప్రతిష్ట రోజురోజుకు దిగజారి పోతుందటంలో సందేహం లేదు.

## కర్నూలు జీజీహెచ్‌లో డైట్



## కమిటీ సమావేశం

**: ఫిబ్రవరి 15 ముగియనున్న డైట్ కాంట్రాక్ట్**
**కర్నూలు హాస్పిటల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హాస్పిటల్ డైట్ మేనేజ్‌మెంట్ కమిటీ ( హెచ్ డి ఎం సి) సమావేశం మంగళవారం మధ్యాహ్నం ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, పోషకంగా, సమతుల్యంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష చేశారు. డైట్ నాణ్యత, పరిమాణం, సేవల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రస్తుత డైట్ కాంట్రాక్టర్ ఒప్పందం ఫిబ్రవరి 15, 2026తో ముగియనున్న నేపథ్యంలో, ఫిబ్రవరి 16 నుంచి అమల్లోకి వచ్చే కొత్త డైట్ టెండర్ల ఏర్పాటుపై చర్చించారు. రోగుల సంక్షేమమే లక్ష్యంగా డైటరీ విభాగం సూపరింటెండెంట్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ మరియు డైటీషియన్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా పనిచేయాలనే నిర్ణయం తీసుకున్నారు.

## గుడిసె కృష్ణమ్మ ను కలిసి నౌలేకల్ టిడిపి కార్యకర్తలు

**: జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు తప్పనిసరి**
**: టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ**
పెద్దకడబూరు డిసెంబర్ 30 ప్రభాతవార్త పార్టీ కష్ట కాలం లో జెండా మోసిన కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని కార్యకర్తల సేవలు పార్టీ ఎప్పుడు మరవదని టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు మంగళవారం నౌలేకల్ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు రాజు నరసప్ప శాంతప్ప రామాంజిని తదితరులు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహిళ జిల్లా అధ్యక్షులు కావడం పట్ల వాల్మీకులంతా గర్విస్తున్నారని ఏ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన వెన్నంటే ఉంటామని కృష్ణమ్మ తమకు భరోసా కల్పించారన్నారు అలాగే గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారన్నారు పార్టీ కోసం

